షణ్ముఖ SHANMUKHAVELUGU
RNI : APTEL / 2023 / 89152
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
1st Year Happy Work Anniversary.
Good for Health
Best for Readers
సంపుటి : 3 సంచిక : 02 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 02 జనవరి 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు
VOLUME : 03 ISSUE : 02 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Friday 02 January 2026 PAGES : 8 PRICE : 3/-

## ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం.. 5 రకాల భూములు 22ఏ జాబితా నుంచి తొలగింపు

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జనవరి 01)



నూతన సంవత్సరం వేళ ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని 5 రకాల కేటగిరిలకు చెందిన భూములను 22ఏ జాబితా నుంచి తొలగించింది. ఈ మేరకు నూతన సంవత్సరంలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తొలి సంతకం చేశారు. మిగిలిన 4 రకాల భూములపై త్వరలో జీవోఎంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. ప్రైవేట్ భూములను 22ఏ జాబితా నుంచి పూర్తిగా తొలగించినట్లు మంత్రి చెప్పారు. ప్రైవేట్ పట్టా భూములకు ఎవరు దరఖాస్తు చేసుకున్నా అధికారులు దానిని సుమోటోగా తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రస్తుత, మాజీ సైనిక ఉద్యోగుల భూములకు సంబంధించిన పత్రాలు ఉంటే నిషిద్ధ జాబితా నుంచి తొలగించాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల భూములను కూడా 22ఏ నుంచి తొలగించాలని ఆదేశించారు. రైతులు, భూ యాజమానుల -మిగతా 2లో

## 2026 అందరికీ అద్భుతమైన సంవత్సరం కావాలి.. రాష్ట్రపతి, ప్రధాని ఆకాంక్ష

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 01)



పాత ఏడాదికి వీడ్కోలు పలుకుతూ.. కొత్త ఆశలతో ప్రపంచం కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టింది. ఈ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధాని మోదీ దేశ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 'నూతన సంవత్సరం సందర్భంగా దేశంలో, విదేశాల్లో ఉన్న భారతీయులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. ఈ నూతన సంవత్సరం కొత్త శక్తి, సానుకూల మార్పులకు ప్రతీక. ఆత్మపరిశీలనకు, కొత్త సంకల్పాలు తీసుకొనేందుకు మంచి అవకాశం. ఈ సందర్భంగా దేశాభివృద్ధి, సామాజిక సామరస్యం, పర్యావరణ పరిరక్షణపై మన నిబద్ధతను చాటుకుందాం. ఈ 2026 మనందరి జీవితాల్లో శాంతి, సంతోషం తీసుకురావాలని.. మరింత బలైమన, -మిగతా 2లో

# 2025లో ఏపీ ప్రస్థానంపై జాతీయ మీడియాలో ప్రత్యేక కథనం



ఏపీలో కూటమి ప్రభుత్వ పాలన
తిరిగి ప్రారంభమైన అమరావతి రాజధాని నిర్మాణ పనులు
విశాఖలో గూగుల్ భారీ డేటా సెంటర్ ఏర్పాటు ప్రకటన
రాష్ట్రానికి లక్షల కోట్ల రూపాయల పెట్టుబడుల ఆకర్షణ
ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ దిశగా ప్రభుత్వ ప్రణాళికలు
'సూపర్ సిక్స్' హామీల అమలుతో పరుగులు తీస్తున్న సంక్షేమం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 01)

2025 సంవత్సరం ఆంధ్రప్రదేశ్‌కు ఒక కొత్త అధ్యాయాన్ని లిఖించింది. రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం... అమరావతి రాజధాని నిర్మాణ పనులను పునఃప్రారంభించడం, భారీ పెట్టుబడులను ఆకర్షించడం, ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ దిశగా ప్రయాణం వంటి కీలక పరిణామాలకు ఈ ఏడాది సాక్ష్యంగా నిలిచింది. ఎన్నికల హామీకి అనుగుణంగా రాజధాని పనులను పట్టాలెక్కించడం ఈ ఏడాదికే తలమానికంగా నిలిచింది. ఈ మేరకు జాతీయ మీడియా సంస్థ ఐఏఎన్ఎస్ ఓ కథనం వెలువరించింది.దాదాపు పదేళ్ల క్రితం ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేసిన అమరావతి పనులను, 2025 మే 2న ఆయన చేతుల మీదుగానే మళ్లీ ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన కలల ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వ సహకారంతో ముందుకు తీసుకెళ్తున్నారు. హైకోర్టు, శాసనసభ, సచివాలయం, హెచ్ఓడీ టవర్ల వంటి రూ. 56,000 కోట్ల విలువైన ప్రాజెక్టుల పనులు తిరిగి మొదలయ్యాయి. 2028 మార్చి నాటికి ఈ పనులు పూర్తిచేస్తామని సీఎం ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇదే క్రమంలో అమరావతిలో రెండో దశ భూ సమీకరణకు కూడా శ్రీకారం చుట్టారు. అమరావతిని అమెరికాలోని సిలికాన్ వ్యాలీ తరహాలో 'క్వాంటమ్ వ్యాలీ'గా అభివృద్ధి చేయాలనే ప్రణాళికలను ప్రభుత్వం ప్రకటించింది.రాష్ట్రానికి పెట్టుబడుల ప్రవాహంలో విశాఖపట్నంలో గూగుల్ తన అతిపెద్ద డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించడం -మిగతా 2లో

## కుట్రదారుల ముసుగులు తొలగిపోయాయి: యూనస్ సర్కార్‌పై షేక్ హసీనా ఫైర్




(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జనవరి 01)

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, అవామీ లీగ్ అధ్యక్షురాలు షేక్ హసీనా.. మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. నూతన సంవత్సర సందేశంలో భాగంగా గురువారం ఆమె స్పందిస్తూ... తీవ్ర అవినీతి, అసత్యాలు, స్వప్రయోజనాలతో ప్రస్తుత పాలకులు దేశాన్ని చీకటిలోకి నెట్టివేస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. దేశాన్ని కాపాడుకోవడానికి ప్రజలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు.ఈ మేరకు అవామీ లీగ్ పార్టీ 'ఎక్స్' ఖాతాలో షేక్ హసీనా సందేశాన్ని పంచుకుంది. "దేశాన్ని నాశనం చేయడానికి కుట్రలు పన్నుతున్న వారి ముసుగులు, దుర్మార్గపు ముఖాలు ఇప్పటికే ప్రజల ముందు బట్టబయలయ్యాయి. చట్టవిరుద్ధంగా -మిగతా 2లో

## దేశం అందరిదీ.. కులమతాలకు అతీతంగా ఉండాలి: మోహన్ భగవత్



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జనవరి 01)

సామాజిక సామరస్యంపై రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలకు బీజేపీ గురువారం పూర్తి మద్దతు తెలిపింది. దేశ ప్రజలందరూ కులం, ధనం, భాష అనే భేదాలను పక్కనపెట్టి, విభజన రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా ఉండాలని భగవత్ పిలుపునిచ్చారు. దేశం ఏ ఒక్క వర్గానికో చెందినది కాదని, ఇది అందరిదని ఆయన స్పష్టం చేశారు.ఇటీవల డెహ్రాడూన్‌లో త్రిపుర విద్యార్థి ఏంజిల్ చక్మా హత్య, జాత్యహంకార దాడి ఆరోపణల నేపథ్యంలో ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతున్న సమయంలో భగవత్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. దేశ సమగ్రతకు సామరస్యమే ప్రధానమని ఆయన పునరుద్ఘాటించారు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన ఉత్తరప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి బ్రజేష్ పాఠక్, భగవత్ సరైన స్ఫూర్తితో మాట్లాడారని కొనియాడారు. సమాజాన్ని ఏకం చేస్తూ, భారతీయ సంస్కృతికి అద్దం పట్టేలా అందరినీ కలుపుకుపోవడమే తమ విధానమని తెలిపారు.

బీజేపీ ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్ స్పందిస్తూ.. భారత్‌లో నివసిస్తూ 'వందేమాతరం' అనే ప్రతి ఒక్కరూ భారతీయులేనని, విశాల దృక్పథంలో హిందువులేనని అన్నారు. మతం ఏదైనా భారత్‌ను తమ మాతృభూమిగా భావించే వారందరూ భారతీయులేనని, భగవత్ వ్యాఖ్యలు అక్షర సత్యమని పేర్కొన్నారు. శివసేన నేత షైనా ఎన్‌సీ కూడా భగవత్ పిలుపును -మిగతా 2లో

## జైశంకర్, పాకిస్థాన్ స్పీకర్ మధ్య కరచాలనం... ఢాకాలో అనూహ్య దృశ్యం

ఢాకాలో కలుసుకున్న జైశంకర్, పాక్ జాతీయ అసెంబ్లీ స్పీకర్

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జనవరి 01)

భారత్, పాకిస్థాన్ మధ్య గత కొంతకాలంగా నెలకొన్న ఉద్రిక్తతల నడుమ, ఇరు దేశాల ఉన్నతాధికారులు చాలా కాలం తర్వాత ముఖాముఖిగా కలుసుకున్నారు. భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీ స్పీకర్ సర్దార్ అయాజ్ సాదిఖ్ బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో ఒకరినొకరు పలకరించుకున్నారు. గత మే నెలలో ఇరు దేశాల మధ్య సైనిక ఘర్షణ జరిగిన తర్వాత ఈ స్థాయిలో ఇద్దరు నేతలు ఎదురుపడటం ఇదే తొలిసారి కావడం ప్రాధాన్యత సంతరించుకుంది.



బంగ్లాదేశ్ మాజీ ప్రధాని బేగం ఖలీదా జియా బుధవారం జరిగిన అంత్యక్రియలకు హాజరయ్యేందుకు ఇరువురు నేతలు తమ తమ దేశాల ప్రతినిధులుగా ఢాకాకు విచ్చేశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ కాంప్లెక్స్‌లో వీరి మధ్య కొద్దిసేపు మాటామంతీ, కరచాలనం -మిగతా 2లో

## 6.17% తగ్గిన నేరాలు

సీసీ కెమెరాల వల్ల 2,514 కేసులు ఛేదించాం

హోం మంత్రి వంగలపూడి అనిత

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 01)

రాష్ట్రంలో 2024తో పోలిస్తే 2025లో నేరాలు 6.17 శాతం మేర తగ్గాయని హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. అల్లర్లు, ఎస్సీ, ఎస్టీలు, మహిళలపై జరిగే నేరాలు, పోక్సో కేసులు బాగా



తగ్గుముఖం పట్టాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1.40 లక్షల సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, ఫలితంగా పోలీసులు 2,514 కేసులు ఛేదించగలిగారని పేర్కొన్నారు. పోలీసు సంక్షేమం కోసం రూ.815 కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. ప్రాపర్టీ నేరాల్లో బాధితులు పోగొట్టుకున్న సొత్తులో 55 శాతం మేర రికవరీ చేయగలిగామని చెప్పారు. 2025లో హోంశాఖ పురోగతిపై బుధవారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేశారు. -మిగతా 2లో

## పురాతన వస్తువుల విభజనకు కొత్త కమిటీ .. ఏపీ సర్కార్ ఉత్తర్వుల జారీ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 01)

రెండు తెలుగు రాష్ట్రాల మధ్య పురాతన వస్తువుల విభజన కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతన కమిటీని ఏర్పాటు చేసింది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర మ్యూజియంలో ఉన్న పురాతన వస్తువులను ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం – 2014 నిబంధనల ప్రకారం రెండు రాష్ట్రాల మధ్య విభజించనున్నారు. ఈ మేరకు 8 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.




కమిటీ ఛైర్‌పర్సన్‌గా రాష్ట్ర సృజనాత్మక, సాంస్కృతిక కమిషన్ ఛైర్‌పర్సన్ తేజస్వీ పొడపాటిని నియమించారు. పురావస్తు, మ్యూజియంల శాఖ కమిషనర్ కన్వీనర్‌గా వ్యవహరించనున్నారు. కమిటీలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన విశ్రాంత ప్రొఫెసర్ వకులాభరణం రామకృష్ణతో పాటు పురావస్తు, మ్యూజియంల శాఖలో సేవలందించిన రిటైర్డ్ స్థపతి డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి, రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ కేఎస్‌బీ కేశవ, రిటైర్డ్ ఏడీ బీ వాసుదేవాచారి, ఏపీ ఆర్థిక శాఖ జాయింట్ సెక్రటరీ ఎం యోగి రెడ్డి సభ్యులుగా నియమితులయ్యారు.ఈ కమిటీ తెలంగాణ రాష్ట్ర కమిటీతో సమావేశమై రాష్ట్రానికి చెందిన పురాతన వస్తువుల గుర్తింపు, ఎంపిక, పర్యవేక్షణ, పంపిణీ చేపట్టనుంది. అలాగే ఆంధ్రప్రదేశ్‌కు చెందిన -మిగతా 2లో

## లోక్‌భవన్‌లో న్యూఇయర్ వేడుకలు.. పాల్గొన్న గవర్నర్ దంపతులు



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జనవరి 01)

లోక్‌భవన్‌లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. దర్బార్ హాల్‌లో జరిగిన వేడుకల్లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సమీరా నజీర్ దంపతులు కేక్ కట్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) -మిగతా 2లో

# గంధం ఎలీషా ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 1)

పొదిలి పట్టణంలో నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని గురువారం గంధం ఎలీషా ఆధ్వర్యంలో పొదిలి బ్యాంక్ కాలనీలోని మాదాలవారిపాలెం మాజీ సర్పంచ్ పెమ్మని ఓంకార్ నివాసం వద్ద కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన మాదాలవారిపాలెం మాజీ సర్పంచ్ పెమ్మని ఓంకార్, ఉపాధ్యాయులు పెమ్మని బాల వెంకటేశ్వర్లు కేక్ కట్ చేసి అందరికి అందజేశారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు వారు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బెనర్జీ, మదర్ వలి, చిన్న, శామ్యూల్, శేఖర్, వెంకటేష్, శ్రీకాంత్, ఉమా, మహేష్, మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 1)

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ప్రకాశం జిల్లా కమిటీ ముద్రించన 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) పి డి జి జోసెఫ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు కేజీ మస్తాన్, కె.వెంకటేశ్వర్లు, వి. బాలకోటయ్య పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## 2025లో ఏపీ ప్రస్థానంపై

# జాతీయ మీడియాలో ప్రత్యేక కథనం

ఒక మైలురాయిగా నిలిచింది. ఐఏఎన్ఎస్ వార్తా సంస్థ తన కథనంలో పేర్కొన్న ప్రకారం, ఈ పరిణామం విశాఖ రూపురేఖలను మార్చేస్తుందని ఐటీ మంత్రి నారా లోకేశ్ అభిప్రాయపడ్డారు. గూగుల్ ఐదేళ్లలో పెట్టనున్న 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో 1.88 లక్షల మందికి ఉపాధి లభించనుంది. గత 16 నెలల్లో రాష్ట్రం 120 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 10 లక్షల కోట్లు) పెట్టుబడులను ఆకర్షించిందని ప్రభుత్వం ప్రకటించింది. ఇటీవల విశాఖలో జరిగిన సీఐఐ సదస్సులో ఏకంగా రూ. 13.25 లక్షల కోట్ల పెట్టుబడులతో 610 ఎంఓయూలు కుదిరాయి.రాష్ట్రంలో మూడు ఆర్థిక కారిడార్లను అభివృద్ధి చేస్తూ 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఏపీని తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. విశాఖపట్నం, అమరావతి, రాయలసీమ ప్రాంతాల్లో ఈ కారిడార్లు ఏర్పాటు కానున్నాయి. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టించాలన్న 'సూపర్ సిక్స్' హామీని నిలబెట్టుకునే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.

సంక్షేమ రంగంలోనూ ప్రభుత్వం తనదైన ముద్ర వేసింది. 'తల్లికి వందనం' పథకం కింద 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ. 10,090 కోట్లు అందించారు. ఆగస్టు 15న ప్రారంభించిన 'స్త్రీ శక్తి' పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారు. అలాగే, 'అన్నదాత సుఖీభవ' కింద 46 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 6,310 కోట్లు జమ చేశారు. ఎన్టీఆర్ భరోసా కింద 63 లక్షల మందికి ఏటా రూ. 33,000 కోట్ల పింఛన్లు అందిస్తున్నారు.

పరిపాలనలో పారదర్శకత కోసం వాట్సాప్ గవర్నెన్స్, విపత్తుల నిర్వహణలో డేటా ఆధారిత నిర్ణయాలు వంటి ఆధునిక పద్ధతులను ప్రభుత్వం అనుసరిస్తోంది. 2029 నాటికి పేదరికం లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దే లక్ష్యంతో 'పీ4' (పబ్లిక్-ప్రైవేట్-పీపుల్ పార్టనర్‌షిప్) కార్యక్రమాన్ని ప్రారంభించడం ఈ ఏడాదిలోని మరో విశేషం. మొత్తం మీద 2025 సంవత్సరం అభివృద్ధి, సంక్షేమం, భవిష్యత్ ప్రణాళికలతో ఏపీకి ఒక బలమైన పునాది వేసింది.

# ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం.. 5 రకాల భూములు 22ఏ జాబితా నుంచి తొలగింపు

హక్కులను రక్షించడమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని మంత్రి అన్నారు.గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను కూటమి ప్రభుత్వం సరిదిద్దుతోందన్నారు. రైతులు, భూ యాజ మానుల హక్కులు రక్షించడమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమన్నారు. రెండు నెలల్లో ఫ్రీ హోల్డ్ భూములపై జీవోఎం సానుకూల నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఫిబ్రవరి నుంచి ఫ్రీ హోల్డ్ అమలు చేసేలా జీవోఎం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. రేపట్నుంచి ఇంటింటికీ వచ్చి కొత్త పాస్ పుస్తకాలను సిబ్బంది రైతులకు అందిస్తారని తెలిపారు. భూముల విషయంలో తప్పు జరిగిందని తేలితే తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. భూముల అక్రమాల నివారణకు ప్రత్యేకంగా యాప్‌ను తీసుకువస్తున్నామన్న మంత్రి... యజమాని భూమికి సంబంధించి సర్వే నెంబర్‌తో ఆధార్ లింక్ చేస్తున్నట్లు వివరించారు. పరిష్కరించ లేని వ్యక్తిగత సమస్యలు ఎక్కువగా గ్రీవెన్స్‌లో వస్తున్నా యని, ఒవర్ వర్క్ లోడ్ వల్లే తహసీల్దార్ కార్యాలయాల్లో ప్రజలకు సకాలంలో సేవలందించ లేకపోతున్నారన్నారు. వీలైనంత త్వరగా పరిష్కరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు.

# కుట్రదారుల ముసుగులు తొలగిపోయాయి: యూనస్ సర్కార్‌పై షేక్ హసీనా ఫైర్

అధికారాన్ని చేజిక్కించుకున్న వారు, మిమ్మల్ని బందీలుగా పట్టుకుని అంతులేని అవినీతి, అబద్ధాలతో దేశాన్ని ఎలా చీకట్లోకి నెట్టారో మీరంతా చూశారు" అని హసీనా పేర్కొన్నారు.ప్రస్తుత పాలకుల వల్ల ప్రపంచవ్యాప్తంగా బంగ్లాదేశ్ అంటే ఒక భయంగా మారిందని, అందుకే ఏ దేశం కూడా బంగ్లాదేశ్‌ను, దాని ప్రజలను గౌరవంగా చూడటం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. విదేశీ పెట్టుబడిదారులు, దాతృత్వ సంస్థలు ఎదుర్కొంటున్న అభద్రత, దేశంలో నెలకొన్న గందరగోళ పరిస్థితుల కారణంగా ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోయిందని వివరించారు."మతం, వర్ణం, వర్గం, వృత్తి, జాతి అనే తేడా లేకుండా ఈ దేశం నిజంగా ప్రజలందరిదీ కావాలన్నదే నా కల, జీవితకాల పోరాట ఆకాంక్ష. కొత్త సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో సామరస్యం, సంతోషం, శ్రేయస్సు తీసుకురావాలి" అని హసీనా ఆకాంక్షించారు. తమ ప్రభుత్వం ప్రపంచ వేదికపై దేశానికి గౌరవప్రదమైన స్థానాన్ని కల్పించడానికి అవిశ్రాంతంగా పనిచేసిందని, కానీ ఇప్పుడు బంగ్లాదేశ్ ప్రత్యేక గుర్తింపు, పాకిస్థాన్ కు వ్యతిరేకంగా 1971 విమోచన యుద్ధ వారసత్వం ప్రశ్నార్థకంగా మారాయని ఆమె ఆవేదన చెందారు."ఈ చీకటి ప్రయాణం నుంచి దేశాన్ని కాపాడేందుకు మనమందరం ఏకం కావాలి. కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ, దేశాన్ని రక్షించుకోవడానికి ప్రతిజ్ఞ చేద్దాం. ప్రజలు ఈ కష్టాలను ఎక్కువ కాలం కొనసాగనివ్వరని నేను గట్టిగా నమ్ముతున్నాను. కొత్త సంవత్సరంలోనే దీనికి ఒక నిర్ణయాత్మక ఫలితాన్ని చూస్తాం" అని షేక్ హసీనా ధీమా వ్యక్తం చేశారు. గతానుభవాలను గుర్తుచేస్తూ, దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు ప్రజలు భేదాభిప్రాయాలను పక్కనపెట్టి ఏకతాటిపై నిలిచారని ఆమె అన్నారు.

# దేశం అందరిదీ.. కులమతాలకు అతీతంగా ఉండాలి: మోహన్ భగవత్

స్వాగతించారు. గుడి, మంచినీటి వనరులు, శ్మశానవాటికల వంటి బహిరంగ ప్రదేశాల్లో ఎవరిపైనా వివక్ష ఉండకూడదని, అందరికీ సమాన ప్రవేశం ఉండాలని ఆమె గుర్తుచేశారు. నిజమైన సామరస్యం వివక్షను వీడటంతోనే మొదలవుతుందని భగవత్ స్పష్టం చేశారు.

# పురాతన వస్తువుల విభజనకు కొత్త కమిటీ .. ఏపీ సర్కార్ ఉత్తర్వుల జారీ

పురాతన వస్తువులను రాష్ట్రానికి బదిలీ చేసి మ్యూజియాల్లో భద్రపరిచే చర్యలు తీసుకోనుంది. దీనికి సంబంధించిన తదుపరి చర్యలు చేపట్టాలని పురావస్తు, మ్యూజియంల కమిషనర్‌కు ఆదేశాలు ఇస్తూ పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ ఉత్తర్వులు జారీ చేశారు.

## లోక్‌భవన్‌లో న్యూఇయర్ వేడుకలు.. పాల్గొన్న గవర్నర్ దంపతులు

విజయానంద్ దంపతులు.. గవర్నర్ దంపతులకు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. లోక్ భవన్ అధికారులు, సిబ్బంది ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

# జైశంకర్, పాకిస్థాన్ స్పీకర్ మధ్య కరచాలనం... ఢాకాలో అనూహ్య దృశ్యం

చోటుచేసుకుంది. ఇది అధికారిక ద్వైపాక్షిక సమావేశం కాదని స్పష్టమవుతోంది. బంగ్లాదేశ్ ప్రధాన సలహాదారు ముహమ్మద్ యూనస్ కార్యాలయం వీరి భేటీకి సంబంధించిన ఫొటోలను అధికారికంగా విడుదల చేసింది.ఈ భేటీపై పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీ సెక్రటేరియట్ ఒక ప్రకటన విడుదల చేసింది. జైశంకరే స్వయంగా స్పీకర్ సాదిఖ్ వద్దకు వచ్చి కరచాలనం చేసి, తనను తాను పరిచయం చేసుకున్నారని ఆ ప్రకటనలో పేర్కొంది. అయితే ఈ పలకరింపుపై భారత విదేశాంగ శాఖ నుంచి ప్రత్యేకంగా ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. సుమారు నాలుగు గంటల పర్యటనలో భాగంగా ఢాకాకు వచ్చిన జైశంకర్, ఖలీదా జియా కుమారుడు తారిక్ రెహమాన్‌ను కూడా కలిసి ప్రధాని మోదీ తరఫున సంతాపం తెలియజేశారు. అనంతరం ఆయన చెన్నైకి బయలుదేరి వెళ్లారు.

# 6.17% తగ్గిన నేరాలు

ప్రధానాంశాలివి. జైళ్ల శాఖలో ఆన్‌లైన్ విధానంలో ఈ-ములాఖత్‌లు ప్రవేశపెట్టాం. ఏపీ కారాగారాలు, సంస్కరణ సేవల చట్టం-2025కు సంబంధించిన ముసాయిదా బిల్లు మంత్రివర్గం ఆమోదం పొందింది. త్వరలోఅసెంబ్లీలో ప్రవేశపెడతాం. అమరావతిలో రూ.200 కోట్లతో అత్యాధునిక వసతులతో కూడిన కేంద్ర కారాగారాన్ని నిర్మించనున్నాం. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.252 కోట్లతో అగ్నిమాపక శాఖకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, ఆధునికీకరణ చేస్తున్నాం. అగ్నిమాపక నిరభ్యంతర పత్రాల (ఎన్వోసీ) జారీ వ్యవస్థను పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ పోర్టల్‌తో అనుసంధానించి, 10 రోజుల్లోనే జారీ చేయిస్తున్నాం. ఎస్పీఎఫ్‌లో 19 ఎస్సై, 245 పోస్టుల భర్తీ ప్రక్రియ త్వరలోమొదలవుతుంది. ప్రాసిక్యూషన్ నాణ్యత పెంచటం వల్ల 110 కేసుల్లో దోషులు జీవితఖైదు పడేలా చేయగలిగాం. 42 అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్టుల భర్తీ ప్రక్రియ చేపట్టాం.

విశ్రాంత/అమరులైన సైనికుల పిల్లల చదువుల కోసం ప్రధానమంత్రి స్కాలర్‌షిప్ స్కీమ్ కింద 996 మందికి లబ్ధి చేకూర్చాం. ఈ విషయంలో దేశంలో అగ్రగామిగా నిలిచాం. రూ.10 కోట్లతో ఏపీ ఎక్స్ సర్వీస్‌మెన్ కార్పొరేషన్ ఏర్పాటు చేశాం.

# 2026 అందరికీ అద్భుతమైన సంవత్సరం కావాలి.. రాష్ట్రపతి, ప్రధాని ఆకాంక్ష

సుసంపన్నమైన భారత నిర్మాణానికి కొత్త శక్తిని నింపాలని ఆకాంక్షిస్తున్నా'- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము '2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఈ ఏడాది అందరికీ శాంతి, ఆరోగ్యం, ఆనందం శ్రేయస్సు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నా. బలమైన, అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాలనే మన సమష్టి సంకల్పాన్ని బలోపేతం చేయాలని కోరుకుంటున్నా' - ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ 'ఈ ఏడాది అందరికీ అద్భుతమైన సంవత్సరం కావాలని కోరుకుంటున్నాను. 2026లో మీ అన్ని ప్రయత్నాలు విజయవంతం కావాలని.. మంచి ఆరోగ్యం, శ్రేయస్సు ఇవ్వాలని ఆకాంక్షిస్తున్నా. సమాజం శాంతి, ఆనందంతో ఉండాలని కోరుకుంటున్నా' -ప్రధాని మోదీ

# జిల్లా ప్రజలకు, అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్















(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 1)

బాపట్ల జిల్లా ప్రజలందరికీ, అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని అందరూ ఆయురారోగ్యాలు సుఖసంతోషంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. గురువారం 2026 నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా కలెక్టర్ బంగ్లా నందు మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాపట్ల జిల్లా ప్రజలందరికీ , అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమవత్సరంలో అందరికీ మంచి జరగాలని అందరూ ఆయురారోగ్యాలు సుఖసంతోషంగా ఉండాలని తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో వేద పండితుల కలెక్టర్ దంపతులను ఆశీర్వాదంచారు. కలెక్టర్‌ను కలిసిన వారందరూ విద్యార్థులకు అవసరమయ్యే విధంగా పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు తదితర సామాగ్రిని జిల్లా కలెక్టర్‌కు అందజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. 2026 సంబంధించిజిల్లా రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారుల సంఘం, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం, యుటిఎఫ్, తదితర సంఘాల ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్లను డైరీలను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. డిఆర్ఓ జి గంగాధర్ గౌడ్, కలెక్టరేట్ ఏఓ మల్లిఖార్జున రావ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులు, సామాన్య ప్రజలు, ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక సంఘాల నాయకులు, స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు తదితరులు పెద్ద ఎత్తున జిల్లా కలెక్టర్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం



## తిరుమల అన్నదాన కార్యక్రమానికి ఎమ్మెల్యే దామచర్ల విరాళం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 1)
ముక్కోటి ఏకాదశి సందర్భంగా తిరుమలలోని కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం తిరుమల (తరువాయి 4లో...)

# ట్రూ అప్ పేరుతో వైసీపీ రూ.32,166 కోట్ల భారం మోపింది

### విద్యుత్ కొనుగోళ్ల నియంత్రణతోనే ప్రజలపై భారం తగ్గిస్తున్నాం
### చంద్రబాబు అనుభవం, దూరదృష్టి తోనే తొలిసారి ట్రూ డౌన్
### ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



(షణ్ముఖ వెలుగు, అద్దంకి, జనవరి 1)
జగన్ నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వం చేసిన పాపాలు గత ఐదేళ్లుగా విద్యుత్ శాఖను, రాష్ట్ర ప్రజలను వెంటాడుతున్నాయని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. దీనికి సంబంధించి మంత్రి గొట్టిపాటి రవికుమార్ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకోకుండా కమీషన్లకు కక్కుర్తిపడిన అప్పటి వైసీపీ ప్రభుత్వ పెద్దలు అడ్డగోలు విద్యుత్ కొనుగోళ్లు చేశారని పేర్కొన్నారు. ట్రూ అప్ పేరుతో రూ.32,166 కోట్లు భారాన్ని ప్రజలపై మోపారని ఆయన స్పష్టం చేశారు. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనలో జరిగిన విద్యుత్ విధ్వంస భారాలను ప్రజలు నేటికీ భరిస్తూనే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన పాలనా అనుభవం, దూరదృష్టితో ప్రజలపై భారం పడకుండా అనేక సంస్కరణలు తీసుకొచ్చారని మంత్రి గొట్టిపాటి తెలిపారు. 2019 వరకు మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఉన్న ఏపీని, వైసీపీ పాలనలో అంధకారంలోకి నెట్టేశారని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై మోయలేని భారం మోపారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టగానే, ప్రజలకు మేలు జరిగేలా కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రైవేటు వ్యక్తుల నుంచి అధిక ధరలకు విద్యుత్ కొనుగోళ్లను కూటమి ప్రభుత్వం తగ్గించిందని తెలిపారు. దీంతో పాటు ఇంధన శాఖ పరిధిలో ఉన్న వివిధ ప్రాజెక్టుల ద్వారా విద్యుత్ ఉత్పత్తిని పూర్తి స్థాయిలో పెంచి విద్యుత్ వ్యవస్థ గాడిలో పెట్టినట్లు స్పష్టం చేశారు. విద్యుత్ రంగంలో పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలను సమన్వయం చేసుకుని ప్రజలపై విద్యుత్ చార్జీల భారం తగ్గించే దిశగా చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. సౌర, పవన, బ్యాటరీ స్టోరేజ్, పంప్డ్ స్టోరేజ్ వంటి వినూత్న పద్ధతులతో విద్యుత్ ఉత్పత్తిని పెంచడమే కాకుండా., బయట కొనుగోళ్లను నియంత్రించినట్లు మంత్రి గొట్టిపాటి తెలిపారు.

**26 ఏళ్లలో తొలిసారి ట్రూ డౌన్...**

1999లో ఏపీఈఆర్‌సీ ఏర్పాటైన నాటి నుంచి తొలిసారిగా ట్రూ డౌన్ అమలు చేసిన ప్రభుత్వంగా కూటమి సర్కార్ చరిత్ర సృష్టించిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. వైసీపీ ప్రభుత్వం ట్రూ అప్ ఛార్జీల పేరుతో రూ.32,166 కోట్ల మేర విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరిచిందని పేర్కొన్నారు. తాజాగా అదనపు ట్రూ అప్ ఛార్జీల భారం ప్రజలపై పడకుండా కూటమి ప్రభుత్వం స్వయంగా భరించేందుకు సిద్ధమైందని తెలిపారు. విద్యుత్ కొనుగోలు చార్జీలు తగ్గించే దిశగా కసరత్తు చేస్తూ, భవిష్యత్తులో మరింతగా విద్యుత్ చార్జీలు తగ్గించేలా స్పష్టమైన ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందిస్తూ, అదనపు భారం లేకుండా చార్జీలు తగ్గించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దేనని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యే ఉగ్ర పిలుపుకు స్పందన



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జనవరి 1)
ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ఓ పిలుపునిచ్చారు. తనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పేందుకు వచ్చే అధికారులు, అనధికారులు, కూటమి శ్రేణులు, ప్రజలు ఎటువంటి పూల బొకేలు, శాలువాలు, స్వీట్లు తీసుకురావద్దని పిలుపునిచ్చారు. అయితే తనను కలిసే వారు కనిగిరి ఏరియా వైద్యశాల అభివృద్ధికి హుండీలో కానుకలు వేయాలని పిలుపునివ్వడం జరిగింది. ప్రజలంతా స్వచ్ఛందంగా ఆసుపత్రి అభివృద్ధికి నగదు హుండీలో వేశారు. కానీ నియోజకవర్గ టీడీపీ నాయకులు పువ్వాడి నాగరాజు వారి తల్లిదండ్రులు పువ్వాడి నాగయ్య, జయమ్మల జ్ఞాపకార్థం ఆసుపత్రి అభివృద్ధికి రూ.1,11,111ల చెక్కును ఎమ్మెల్యే ఉగ్రకు అందజేశారు. చెక్కు అందజేసి నాగరాజును ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

## బాధ్యతలు చేపట్టిన డీఆర్వో ఓబులేసు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జనవరి 1)
మార్కాపురం జిల్లాలోని తర్లుపాడు రోడ్డులోని ఆర్ అండ్ ఆర్ నూతన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం డిఆర్ఓ ఓబులేసు 2026 నూతన సంవత్సర సందర్భంగా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టిన వెంటనే సుంకేసుల వెలుగొండ నిర్వాసితులు కలిసి తమ సమస్యని పరిష్కరించాల్సిందిగా కోరారు. వెలుగొండ నిర్వాసితుల సమస్యని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాలు అన్ని పేర్లు కూడా మార్కాపురం జిల్లాగా మార్చవలసిందిగా జిల్లా కలెక్టర్ రాజబాబు ఆదేశించారని వివరించారు. మార్కాపురం జిల్లా వాసులకు వెలుగొండ ప్రాజెక్టు తమ చిరకాల కోరికను కూడా వెలుగొండ ప్రాజెక్టు ఈ సంవత్సరం డిసెంబర్‌కి పూర్తి చేస్తామన్నారు. మార్కాపురం జిల్లా వాసులకి తమ సమస్యలు పరిష్కరించుటకు జిల్లా యంత్రాంగం అంతా కూడా సిద్ధం చేశారని జిల్లా కలెక్టర్ రాజాబాబు తెలిపారన్నారు. అనంతరం మార్కాపురం మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణ, డిఆర్ఓ విభూషణ్ కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జనవరి 1)
గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠీకి గురువారం గుంటూరు రేంజ్ ఐజి కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గుంటూరు రేంజ్ ఐజీ ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు సీనియర్ ఎస్పీగా పదోన్నతి లభించిన సందర్భంలో శుభాకాంక్షలు తెలియజేశారు.



## 800 కేజీల భారీ కేక్ కట్ చేసిన మాజీ ఎమ్మెల్యే



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జనవరి 1)
మార్కాపురం జిల్లా కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు స్వగృహం వద్ద నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 800 కేజీల భారీ కేకును ఏర్పాటు చేశారు. గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. నియోజకవర్గంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి రాంబాబుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## జిపిఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జనవరి 1)**
జిపిఎస్ ఫౌండేషన్ఆధ్వర్యంలో ఎర్రగొండపాలెం మండలం గుర్రపుసాల గ్రామంలో అట్టహాసంగా నూతన సంవత్సర వేడుకలు జరిగినాయి. ఈ సందర్భంగా గ్రామంలో స్టూడెంట్స్ అందరికీ ఆటల పోటీలు కబడ్డీ రన్నింగ్ మ్యూజికల్ చెయర్స్ నిర్వహించారు. గెలిచిన వారందరికీ గుర్రపుసాల గ్రామ పెద్దల చేతుల మీదుగా బహుమతులు ఇచ్చారు.ముఖ్య అతిథిగా స్థానిక పాస్టర్ పీటర్సన్ ఆహ్వానించారు. పీటర్సన్ మాట్లాడుతూ జీవితంలో ఏం సాధించాలన్నా అది కేవలం చదువుతోనే సాధ్యమని అన్నారు. తరువాత జిపిఎస్ ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ గుర్రపుసాల గ్రామంలో ఉన్న సమస్యలను గ్రామస్తులకు వివరించారు. వాటిని మనమే పరిష్కరించుకోవచ్చని చెప్పారు. చివరిగా గుర్రపుసాల గ్రామ ప్రజలందరికీ జిపిఎస్ ఫౌండేషన్ తరపున ప్రతి ఇంటికి రెండు మొక్కలను పంపిణీ చేశారు. చిన్నపిల్లలతో డ్యాన్సులు, స్కిట్‌లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంఘ పెద్దలు, సంఘస్తులు జిపిఎస్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

## జన విజ్ఞాన వేదిక క్యాలెండర్ ఆవిష్కరణ



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 1)**
పొదిలి పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో గురువారం జన విజ్ఞాన వేదిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ప్రకాశం జిల్లా జెవివి ఉపాధ్యక్షులు దాసరి గురుస్వామి కార్యదర్శి బి దేవ ప్రసాదు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా జేవివి ఉపాధ్యక్షులు దాసరి గురుస్వామి మాట్లాడుతూ విద్యార్థులలో ఆలోచనాశక్తిని సృజనాత్మకతను పెంపొందించుటకు మూఢనమ్మకాల నిర్మూలనకు, ఎంతగానో కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా కార్యదర్శి బి దేవప్రసాద్, పొదిలి తాలూకా విశ్రాంత ఉద్యోగుల అధ్యక్షులు ఏ బాదుల్లా గౌరవ అధ్యక్షులు వీరారెడ్డి, కార్యదర్శి షేక్ మదార్ వలి, కోశాధికారి చిట్టెంశెట్టి సుబ్బారావు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కే ఎలమందరెడ్డి, హబీబుల్లా ఫౌండేషన్ చైర్మన్ కరిముల్లా బేగ్, విశ్రాంత ఉపాధ్యాయులు మూసా జానీ, వెంకట నారాయణ, సుబ్బారావు, పురుషోత్తం, విక్రమార్క, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## నేతలకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు





**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 1)**
సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఏపి మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డికి మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు గురువారం వారి నివాసం వద్దకు వెళ్లి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాలు కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కర్ణ తిరుపతమ్మ, మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు, మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసులు, సీనియర్ నాయకులు కర్ణ కోటిరెడ్డి, టిడిపి నాయకులు మండవ మురళీమోహన్, పల్లపోతు ప్రసాద్, మండవ ప్రసాద్, గుమ్మల్ల వెంకటరావు, పల్లపోతు రమేష్ బాబు, వల్లపోతు వెంకట్రావు, ఉన్నం శ్రీనివాసులు, చల్ల సురేష్, చల్లా శ్రీనివాసులు, మోరు బోయిన మాల్యాద్రి, గట్టు బోయిన మల్లికార్జున, దాసరి కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.



## ఏఎంసి చైర్మన్ సయ్యద్ ఇమాంసా కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 1)**
పొదిలి ఏఎంసి చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసాకు ఏఎంసి సెక్రటరీ రవిశంకర్‌రెడ్డి, సూపర్ వైజర్ వెంకటేశ్వర్లు నాయక్‌లు గురువారం మార్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలమాలలు వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుమల అన్నదాన కార్యక్రమానికి ఎమ్మెల్యే దామచర్ల విరాళం

జేఈవో క్యాంపు కార్యాలయం నందు జేఈవో వెంకన్న చౌదరికి ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు వారి కుటుంబ సభ్యులతో కలిసి అన్నదానం కార్యక్రమానికి రూ.21,63,740 రూపాయలను స్వామి వారికి విరాళం అందించారు.

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 1)**
పొదిలి పట్టణంలోని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ ఆధ్వర్యంలో ఆయన నివాసం వద్ద నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం రాత్రి 12 గంటలకు అభిమానులు, ఆర్యవైశ్యులు ఏర్పాటు చేసి భారీ కేక్ కట్ చేసి అందరికీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన తనను కలిసిన ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను గునుపూడి భాస్కర్ ఆవిష్కరించారు. అనంతరం అల్పాహారం ఏర్పాటు చేశారు.





## బ్రిలియంట్ కంప్యూటర్స్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 1)**





స్థానిక అంజయ్య రోడ్డు లోని బ్రిలియంట్ కంప్యూటర్స్ సంస్థలో బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. బ్రిలియంట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ఎస్‌కే షేక్ న్యామతుల్లాబాషా, ఎండీ తాహురాలు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ న్యామతుల్లా గత 31 ఏళ్లుగా సంస్థను ఆదరిస్తున్న ఒంగోలు ప్రజలకు తమ కృతజ్ఞతలు తెలుపుకుంటూ నూతన సంవత్సరం సందర్భంగా 100 మంది పేద విద్యార్థులకు ఉచిత జాబ్ ఓరియేంటెడ్ కంప్యూటర్ శిక్షణను ఇస్తున్నట్లు తెలిపారు. అందుకోసం ఈనెల 4వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని వారు కోరారు. విద్యార్థినీ, విద్యార్థులు అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సమన్వయకర్త కోటేశ్వరరావు, నాగార్జున, డైరెక్టర్ అఖిల్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీ కార్యాలయంలో నూతన సంబరాలు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 1)**
నూతన సంవత్సరం సందర్భంగా గుంటూరు రోడ్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు గురువారం నూతన సంవత్సర వేడుకరలు జరిగాయి. ఈ వేడుకల్లో ఒంగోలు నగరం, 23వ డివిజన్ యువ నాయకులు, ఒంగోలు పార్లమెంట్ ఐటిడిపి ప్రధాన కార్యదర్శి గోపు వీరాంజనేయులు, 107 బూత్ కో కన్వీనర్ వాయల మల్లిఖార్జున (కొత్తపట్నం మండలం ఐటిడిపి అధ్యక్షులు), ఐటిడిపి టౌన్ అధ్యక్షులు ఓట్ల వెంకట భార్గవ్ సాయి , ఐటిడిపి టౌన్ కార్యనిర్వహక కార్యదర్శి షేక్ సిద్దిక్ బబ్లూ, మరియు ఐటిడిపి నాయకులు ప్రశాంత్, ఐటిడిపి సభ్యులులి పాల్గొని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

## గత సంవత్సరం సాధించిన ప్రగతి కంటే మెరుగైన ప్రగతిని ఈ నూతన సంవత్సరంలో సాధించాలి
## ఉత్తమ పోలీసింగ్ విధానాలను అవలంబిస్తూ జిల్లా పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత ఇనుమడింప చేయాలి
## జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు










**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 1)**

నూతన సంవత్సర సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో కేక్ కట్ చేసి పోలీస్ అధికారులు, సిబ్బంది, జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు తెలియజేశారు. కొత్త ఏడాదిలో రెట్టించిన ఉత్సాహంతో పని చేసేలా సిబ్బందికి సూర్తీ నింపారు. కొత్త సంవత్సరంలో అందరికీ శుభములే కలగాలని ఆకాంక్షించారు. అనంతరం ఉత్తమ పోలీసింగ్ విధానాలు గురించి ఎస్పీ అధికారులకు పలు సూచనలు తెలియచేసారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గత సంవత్సరం సాధించిన ప్రగతికంటే ఈ నూతన సంవత్సరంలో మరింత మెరుగైన ఫలితాలను సాధించాలని సూచించారు. అందరూ సమిష్టి క ృషితో ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని, సమస్యలతో వచ్చిన బాధితుల పట్ల సానుభూతితో వ్యవహరిస్తూ వారి పక్షాన నిలవాలని తెలిపారు. బాధితులకు న్యాయం చేస్తామన్న నమ్మకాన్ని కలిగించే విధంగా పోలీసులు పనిచేయాలన్నారు. ఒక పోలీస్ అధికారిగా సమాజంలో మంచి పనులు చేసే గొప్ప అవకాశం ఉందని, మనం చేసే ప్రతి మంచి పని సమాజంపై విశేష ప్రభావం చూపుతుందన్నారు. కావున పోలీసులు నిత్యం ప్రజలతో మమేకమై, వారికి మరింత చేరువయ్యేలా సేవలను అందిస్తూ జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఏవైనా సమస్యలు లేదా సూచనలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. డీటీసీ ట్రైనింగ్ సెంటర్‌లో శిక్షణార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా ఎస్పీ పోలీస్ డీటీసీ ట్రైనింగ్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందరరేగా శిక్షణ కేంద్రంలో కేక్ కట్ చేసి, శిక్షణ పొందుతున్న కానిస్టేబుళ్లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2026 సంవత్సరం మీ అందరికీ ప్రత్యేకమైన సంవత్సరంగా నిలవాలని, మీకు, మీ కుటుంబ సభ్యులకు సుఖసంతోషాలు, ఆరోగ్యం, మరిన్ని విజయాలు కలగాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఈ ట్రైనింగ్ అత్యంత ముఖ్యమైందని, దీన్ని సీరియస్‌గా తీసుకొని శ్రద్ధతో చేస్తురని ప్రశంసించారు. శిక్షణ సమయంలో గాయాలు కలగకుండా అప్రమత్తంగా ఉండాలని, ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ సానుకూల ఆలోచనలతో ముందుకు సాగాలని సూచించారు. అలాగే, ఈ బేసిక్ ట్రైనింగ్ ఏ విధంగా కొనసాగుతుందో భవిష్యత్తులో కూడా అదే విధంగా విధి నిర్వహణలో ప్రతిబింబించాలన్నారు. శిక్షణలో క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరిగా ఉండాలని అధికారులను ఆదేశించారు. శిక్షణ నాణ్యతతో సాగాలని, స్పష్టమైన మరియు సరైన భాషలో బోధన ఉండాలని సూచించారు. శిక్షణార్థులకు ఏవైనా సమస్యలు ఎదురైతే స్వయంగా తెలియజేసుకునే విధంగా స్వేచ్ఛ కల్పించాలని అధికారులకు పలు సూచనలు చేసారు. ట్రైనింగ్ సెంటర్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అందరూ డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మినీ అంగన్వాడి కేంద్రాలను మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా మార్చటం హర్షదాయకం





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జనవరి 1)**

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రవ్యాప్తంగా 4,687 మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా మార్చుతూ ఉత్తర్వులు జారీ చేసిందని, అందులో భాగంగా కనిగిరి ప్రాజెక్టులోని మూడు మండలాలలో 44 మినీ అంగన్వాడి కేంద్రాలను మెయిన్ అంగన్వాడి కేంద్రాలుగా మార్చిన ఉత్తర్వులను కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఎకో పార్కు నందు జరిగిన నూతన సంవత్సర వేడుకలు కార్యక్రమంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అంగన్వాడీ కార్యకర్తలకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ జరిగిందని, ఇప్పుడు కేంద్రాలను అప్ గ్రేడ్ చేయటం వలన బాధ్యత మరింత పెరిగిందని నమోదైన లబ్ధిదారులకు ఎటువంటి అంతరాయం కలగకుండా సేవలు అందించాలని తెలిపారు. కనిగిరి మండలం 18, పామూరు మండలం 14, పీసీ పల్లి మండలం 12 మంది ఉత్తర్వులు అందుకున్న కార్యకర్తలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సిడిపిఓ పి సరోజిని, సూపర్వైజర్లు పార్వతి, పద్మజ, ధనలక్ష్మి, సుమతి, మల్లేశ్వరి, కోఆర్డినేటర్ అశ్విని పాల్గొన్నారు.

# ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించాలి

## ప్రతి ఇల్లు, ప్రతి గ్రామం శుభ్రంగా ఉండాలి
## జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్

**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 1)**



ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి తడి చెత్త పొడి చెత్తను 100 శాతం సేకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. గురువారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టరేట్ నందు స్వేచ్ఛం ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో బాపట్ల జిల్లాకు మొదట విడతగా 8 ఈ-ఆటోలను కేటాయించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ వి వినోద్ కుమార్ ఆటోలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి రోజు ప్రతి ఇంటి నుంచి తడి చెత్త, పొడి చెత్తను 100 శాతం సేకరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాను, రాష్ట్రాన్ని పరిశుభ్రంగా మార్చడం కోసం ప్రతి రోజు చెత్త వంటి వ్యర్థాలను నిర్మూలించడం కోసం రాష్ట్రంలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు జిల్లాలో ప్రతి నెల మూడో శనివారం పర్యావరణ పరిరక్షణ కోసం జిల్లాలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్రా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామ స్థాయిలో ప్రతి రోజు చెత్త సేకరణ అనంతరం చెత్తను డంపింగ్ యార్డ్ లకు తరలించేందుకు - ఆటోలను స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా జిల్లాకు మొదటి విడతలో 8 ఈ-ఆటోలు రావడం జరిగిందని ఈ ఆటోలను చీరాల, బాపట్ల, పర్చూరు, చెరుకుపల్లి, నగరం, కర్లపాలెం, కరస్పాడు, అద్దంకి మండలాల పరిధిలోని దేవినూతల, వెస్ట్ బాపట్ల, దేవరపల్లి, బలుసు పాలెం, నగరం, సింగరకొండ పాలెం, కర్లపాలెం, పామిడిపడు గ్రామ పంచాయతీలకు ఈ- ఆటోలను గురువారం జిల్లా కలెక్టరేట్ నుంచి సంబంధిత మండలాలకు పంపడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యల్ ప్రభాకరరావు, తదితరులు పాల్గొన్నారు.



# డీఎస్పీని కలిసిన మిరియం శ్రీనివాస్

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 1)**

నూతన సంవత్సర సందర్భంగా గురువారం డిఎస్పీని, సిఐని ఉలవపాడులో ఎస్ఐని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాస్ కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.






# పొన్నలూరు నూతన ఎస్ఐగా పి సత్యనారాయణ



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 1)**

పొన్నలూరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్‌గా పి సత్యనారాయణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు జూదం, అక్రమ మద్యం పై ప్రత్యేక ద ృష్టి సాధిస్తామని తెలిపారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ కే అనుక్ పామూరు పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు.

# జిల్లా ప్రధాన కార్యదర్శికి నూతన సంవత్సర శుభాకాంక్షలు



**(షణ్ముఖ వెలుగు, చినగంజాం, జనవరి 1)**

మండలంలోని కడవకుదురు గ్రామం నందు గురువారం జరిగిన కార్యక్రమంలో బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి నక్కల వీర రాఘవులని రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల సంఘం గౌరవధ్యక్షుడు జి వి రాఘవరెడ్డి కలసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి నాగరాజురెడ్డి, రమణ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు





**(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, జనవరి 1)**

చీమకుర్తి పట్టణ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, యూనిట్ ఇంచార్జ్ యడ్లపల్లి రామ్ బ్రహ్మం తన అభిమానుల తో కలిసి తమ నివాసంలో నూతన సంవత్సర వేడుకలలో పాల్గొన్నారు. కేక్ కట్ చేసి తన అభిమానులకు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రామబ్రహ్మం మాట్లాడుతూ 2026 సంవత్సరం అందరికీ మంచి జరగాలని, అందరూ తలపెట్టిన కార్యక్రమాలు విజయవంతంగా జరగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, చీమకుర్తి క్రిస్టియన్ పాలెం తెలుగు యువత పాల్గొన్నారు.

## కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ మాగుంట







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 1)

2026 నూతన సంవత్సరం సందర్భంగా ఒంగోలు రామ్ నగర్ రెండో లైన్ లోని మాగుంట కార్యాలయంలో అభిమానులు ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకలలో ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వివిధ నియోజకవర్గాల నుంచి మాగుంట కార్యాలయానికి తరలివచ్చి మాగుంట శ్రీనివాసులు రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మున్సిపల్ కార్యాలయంలో కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే దామచర్ల









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 1)

నూతన సంవత్సర సందదర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకలు, మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే వివిధ మండలాల నుండి టిడిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు వచ్చి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పర్చూరు అభివృద్ధే నా సంకల్పం - ప్రజలే నా శక్తి

### ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా
### ఉత్సాహంగా సాగిన నూతన సంవత్సరం వేడుకల్లో
### ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



(షణ్ముఖ వెలుగు, మార్టూరు, జనవరి 1)

పర్చూరు నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన ప్రాంతంగా తీర్చిదిద్దడమే నా జీవిత లక్ష్యం. ప్రజల ఆశీస్సులు, సహకారంతో అభివ ృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తాను అని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు స్పష్టం చేశారు. నూతన సంవత్సరం సందదరేగా ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందదరేగా వేలాదిమంది ప్రజలు నాయకులు కార్యకర్తలు అధికారులతో క్యాంప్ కార్యాలయం కిక్కిరిసిపోయింది. పెద్ద సంఖ్యలో ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రజల అభివృద్ధే లక్ష్యం. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్చూరు నియోజకవర్గ అభివృద్ధే నా సంకల్పం. ప్రతి అవకాశాన్ని ప్రజల శ్రేయస్సు కోసమే వినియోగిస్తాను. సాగు, ఉపాధి, మౌలిక సదుపాయాల కల్పనలో ఎక్కడా వెనకడుగు వేయం అని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో నవ్యాంధ్రరాష్ట్ర అభివృద్ధి దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు



నాయుడు సారథ్యంలో నవ్యాంధ్రప్రదేశ్ వేగంగా ముందుకెళ్తోందని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. అలాగే రాష్ట్ర అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అందిస్తున్న సహకారం అమోఘమని కొనియాడారు. మంచి ఆశయాలతో రాజకీయాల్లోకి వచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రజాసేవకు నిదర్శనమని అన్నారు.

**రూ.50 కోట్ల డ్వాక్రా రుణాలు...**

పేద మహిళల ఆర్థికాభివ ృద్ధే లక్ష్యంగా రూ.50 కోట్ల మేర డ్వాక్రా రుణాలు అందించినట్లు తెలిపారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు. సందర్భంగా 160 మందికి వినికిడి యంత్రాలు వినికిడి సమస్యతో బాధపడుతున్న 160 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఏలూరి సహకారంతో వినికిడి యంత్రాలు అందించారు.

**ఉత్తమ కార్యకర్తలకు సన్మానం...**

తెలుగుదేశం పార్టీ అభ్యున్నతి కోసం పార్టీ కోసం నిరంతరం కృషి చేసిన ఉత్తమ కార్యకర్తలను ఎమ్మెల్యే ఏలూరి ప్రశంసా పత్రాలతో సన్మానించి వారి సేవలను అభినందించారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని పేర్కొన్నారు.

**సందడిగా నూతన సంవత్సరం వేడుకలు...**

నూతన సంవత్సరం వేడుకలు సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి తనను కలిసేందుకు వచ్చే ప్రజలు అధికారులు, నాయకులు కార్యకర్తలు పుష్పగుచ్ఛాలు కేకులు శాలువాలు తీసుకురావద్దని పిలుపునిచ్చారు. దీనికి స్పందించిన ప్రజలు అధికారులు నాయకులు కేకులు, పూలమాలలకు స్వస్తి పలికారు. నూతన సంవత్సర వేడుకలు ఉత్సాహంగా సాగాయి. ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

**ప్రజల జీవితాల్లో ఆనందం ఆరోగ్యం...**

కొత్త ఆశలు, కొత్త ఆశయాలతో ప్రారంభమయ్యే ఈ నూతన సంవత్సరం మీ జీవితాల్లో ఆరోగ్యం, ఆనందం, శాంతి, సుభిక్షతలు నింపాలని ఎమ్మెల్యే ఏలూరి ఆకాంక్షించారు.ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా, అభివృద్ధి సంక్షేమ మార్గంలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు క ృషి చేస్తామన్నారు. ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో వెలసిపోవాలి, యువతకు మంచి భవిష్యత్తు కలగాలి, రైతులు, కార్మికులు, మహిళలు అన్నివర్గాల ప్రజలు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలి అన్నదే నా ఆకాంక్ష అన్నారు.

# అమర జవాన్‌కి కన్నీటి వీడ్కోలు





(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జనవరి 1)



బాపట్ల జిల్లా చిన్నగంజాంలో అమర జవాన్ మున్నం భావన్నారాయణరెడ్డి (34) అంతిమ యాత్ర భారీ జనసంద్రం మధ్య కొనసాగింది. జనం కన్నీటితో వీడ్కోలు పలికారు. అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. డిసెంబర్ 30న బీహార్ లో 63 బీఎన్ ఖాగ్రా క్యాంపులో బిఎస్ఎఫ్ జవాన్‌గా భావన్నారాయణరెడ్డి విధులు నిర్వహిస్తు జవాన్ గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే.ఆయన పార్థివ దేహాన్ని గురువారం బిఎస్ఎఫ్ జీడీ రామచంద్రప్ప అధికారులు ప్రత్యేక సైనిక వాహనంలో మొదట చిన్నగంజాం రైల్వే గేటు సెంటర్ కి చేరుకుంది.అక్కడి నుంచి చిన్నగంజాం,అంబెడ్కర్ సెంటర్, మార్కెట్ సెంటర్ మేదగా మూలగానివారిపాలేం వరకు ఆర్మీ వాహనంలో భావన్నారాయణరెడ్డి పార్థివ దేహాన్ని తరలించారు. ఈ సందర్భంగా జరిగిన యాత్రలో యవకులు,గ్రామస్తులు రోడ్డుకు ఇరువైపులా నిలుచుని అడుగడుగునా పూలు చల్లుతూ జై జవాన్, అమర్ రహే భవన్నరాయణ అంటూ సెల్యూట్ చేస్తూ నినాదాలు చేశారు.అంతిమ యాత్ర అనంతరం స్వగ్రామైన మూలగానివారిపాలేం రుద్రభూమిలో జవాన్ భవన్నరాయణ అంత్యక్రియలు సైనిక్, ఏపీ ప్రభుత్వ లాంఛనాలతో జరిగాయి.బిఎస్ఎఫ్, ఏపీ పోలీసులు జవాన్ భవన్నరాయణ పార్ధవదేహం వద్ద నిలబడి గౌరవవందనం చేసి గాలిలోకి కాల్పులు జరిపి శ్రద్ధాంజలి ఘటించారు. తుది వీడ్కోలు పలకడానికి జనం భారీ సంఖ్యలో తరలివచ్చారు. చిన్నగంజాం తహశీల్దార్ జె ప్రభాకకరావు దగ్గర ఉండి ఏర్పాట్లను పరిశీలించారు. ఎస్ఐ రమేష్ అధ్వర్యంలో పోలీసు సిబ్బంది బందోబస్తును నిర్వహించారు.

## బాపట్ల జిల్లా ప్రజలకు, అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### జిల్లా ఇంచార్జి మంత్రి కొలుసు పార్థసారథి

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 1)



ప్రజలు బాగుంటేనే రాష్ట్ర బాగుంటుందన్న ముందుచూపు కలిగిన నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఈ నూతన సంవత్సరం లో బాపట్ల జిల్లా అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథి గురువారం ఒక ప్రకటనను తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళు తున్న జిల్లా అధికారులకు, సంక్షేమ పథకాలు అందుకుంటున్న ప్రజలందరికి ఈ నూతన సంవత్సరంలో అందరూ ఆనందంగా సంతోషంగా ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించి అనేక సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబం అభివృద్ధిచెంది సమగ్ర అభివృద్ధి సమాన అవకాశాలు అనే ధ్యేయంతో బాపట్ల జిల్లాను రాష్ట్రంలోని మొదటి స్థానంలో ఉండేలా పనిచేస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్, జాయింట్ కలెక్టర్ భావన, జిల్లా అధికారులందరికీ ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నాని మంత్రి ఆ ప్రకటనలో తెలిపారు.

## ప్రకాశం కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 1)

ప్రకాశం జిల్లా కలెక్టర్ పి రాజాబాబుని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గురువారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. కందుకూరు నియోజకవర్గం తిరిగి ప్రకాశం జిల్లాలో కలిసిన సందర్భంగా కలెక్టర్ ను కలిసి శాలువాతో సత్కరించారు. కందుకూరు నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, బెజవాడ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## భీమవరం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 1)

మండలంలోని భీమవరం గ్రామంలో గురువారం జనవరి 1వ తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో భీమవరం సచివాలయ సిబ్బందితోపాటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కాకర్లపూడివెంకట రామరాజు పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తిరునాలను తలపించిన నూతన సంవత్సర వేడుకలు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జనవరి 1)

నూతన సంవత్సర వేడుకలు కనిగిరిలో కోలాహలంగా జరిగాయి. ఎమ్మెల్యే, టిడిపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి కంభం రోడ్డులోని ఎకో ఫారెస్ట్ పార్క్‌లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. కనిగిరి ప్రాంత ప్రజలతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల నుండి కూటమి శ్రేణులు తరలివచ్చారు. అధికారులతో పాటు కూటమి శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యే ఉగ్రకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో



ఎమ్మెల్యే సతీమణి ప్రముఖ వైద్యురాలు డాక్టర్ కవిత, ఎమ్మెల్యే తనయుడు జయసింహారెడ్డిలు కూడా పాల్గొన్నారు. పార్కులో విశాలంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపే వేదికతో పాటు పాటకచేరితో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. మునుపెన్నడూ లేని విధంగా 20 వేల మందికి పైగా హాజరై ఎమ్మెల్యే ఉగ్ర దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమాన్ని టిడిపి అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, షేక్ ఫిరోజ్, డిసిఎంఎస్ ఛైర్మన్ శ్యామల కాశిరెడ్డిలు పర్యవేక్షించారు. అధికారులు, అనధికారులతో కంభం రోడ్డు కిటకిటలాడింది. ఒక దశలో ట్రాఫిక్ జామ్ భారీగా అయ్యింది.













# ఎరిక్షన్ బాబుకు శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నాయకులు, అభిమానులు

## ఉప్పెనలా కదలి వచ్చిన తెలుగు దండు






(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జనవరి 1)

యర్రగొండపాలెంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు వైభవంగా నిర్వహించారు. యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు నూతన సంవత్సర వేడుకలో పాల్గొని కేక్ కట్ చేసి నియోజకవర్గ ప్రజలకు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని 5 మండలాల నుండి తెలుగు తమ్ముళ్ళు, అధికారులు భారీగా తరలి వచ్చి ఎరిక్షన్ బాబుకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు తమ్ముళ్ళ తాకిడికి కార్యాలయం కిటకిట లాడింది. ఎరిక్షన్ బాబుకి శుభాకాంక్షలు తెలిపేందుకు టిడిపి శ్రేణులు పోటీ పడటంతో వారిని నియంత్రించేందుకు పోలీస్‌లు శ్రమించారు. ఈ సందర్భంగా కార్యాలయానికి వచ్చిన క్యాడర్ కోసం ఎరిక్షన్ బాబు విందును ఏర్పాటు చేశారు.

# పేదల ఆరోగ్య భద్రతకు అండగా సీఎంఆర్ఎఫ్ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

## రూ.22,52,634 సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



(షణ్ముఖ వెలుగు, మార్టూరు, జనవరి 1)

పేదల ఆరోగ్య భద్రతకు అండగా నిలుస్తూ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.22,52,634 విలువైన చెక్కులను 43 మంది లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందతరేగా లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరిస్తూ వారి ఆరోగ్య పరిస్థితులు, కుటుంబ పరిస్థితులు, చికిత్స వివరాలు అడిగి తెలుసుకున్నారు. కష్టకాలంలో ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇస్తూ, అవసరమైన సహాయం ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. అనారోగ్యంతో బాధపడే పేద కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తున్నామన్నారు. అవసరమైన ప్రతి ఒక్కరికీ సీఎంఆర్ఎఫ్ ద్వారా సహాయం అందేలా కృషి చేస్తున్నాం అని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

# మాజీమంత్రి శిద్దా రాఘవరావు నివాసంలో అట్టహాసంగా నూతన సంవత్సర వేడుకలు

## అభిమానులు సందడితో కోలాహలంగా శిద్దా నివాసం













(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జనవరి 1)

మాజీమంత్రి శిద్దా రాఘవరావు నివాసంలో తమ అభిమాన నాయకుడు శిద్దా రాఘవరావు, యువ నాయకులు శిద్దా సుధీర్ కుమార్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు ఉమ్మడి ప్రకాశం జిల్లాల నుండి అభిమానులు, శ్రేయోభిలాషులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు భారీగా తరలి వచ్చారు. జ్యోతి గ్రానైట్ ఎక్స్పోర్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సిఓఓ ఎమ్ శివరామ్ పవన్, ఫ్యాక్టరీ సిబ్బంది ఏర్పాటు చేసిన భారీ కేకును శిద్దా రాఘవరావు, శిద్దా సుధీర్ కుమార్ కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. జ్యోతి గ్రానైట్ సిఓఓ ఎమ్ శివరామ్ ఆధ్వర్యంలో భారీ గజమాలను శిద్దా రాఘవరావు దంపతులు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని శిద్దా రాఘవరావు దంపతులకు కు శుభాకాంక్షలు తెలిపారు. మాజీమంత్రి శిద్దా రాఘవరావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వారిలో దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, దర్శి, కురిచేడు, దొనకొండ, తాళ్లూరు, ముండ్లమూరు మండలాలకు చెందిన నాయకులు, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉమ్మడి ప్రకాశంజిల్లాకు చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఒంగోలు బాపూజీ మార్కెట్ కాంపెక్స్ అసోసియేషన్, గోల్డ్ మర్చంట్ అసోసియేషన్, సిల్వర్ మర్చంట్ అసోసియేషన్, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్, వాసవి క్లబ్, వాసవి మహిళలు, ఆర్యవైశ్య యువ జన సంఘం ప్రతినిధులు శిద్దా రాఘవరావు దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. చీమకుర్తి ఎస్.కె.ఆర్ బదిరధుల పాఠశాలకు చెందిన విద్యార్థులు శిద్దా సుధీర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బల్లికురవ లక్ష్మి గ్రానైట్ మేనజర్ ఉప్పుటూరి కృష్ణ, చందోలు మణికంఠ, షేక్ గౌస్ బాష గజ మాలతో శిద్దా రాఘవరావు దంపతులకు, సత్కారం చేశారు. వాసవి గ్రానైట్, సుదర్శన్ గ్రానైట్, గోల్డెన్ గ్రానైట్ సిబ్బంది, దర్శి శిద్దా యూత్ ఆధ్వర్యంలో శిద్దా రాఘవరావు దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసారు. జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొగ్గవరపు సుబ్బారావు, జలదంకి కృష్ణారావు అధ్వర్యంలో అద్దంకి, పాములు, కందుకూరు, చీరాల, ఒంగోలు ,చీమకుర్తి, తాళ్లూరు, ముండ్లమూరు, దర్శి, కురిచేడు, దొనకొండ, మార్కాపురం, కందుకూరుకు చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకులు శిద్దా రాఘవరావు దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. వాసవి క్లబ్ సభ్యులు, దర్శి ,చీమకుర్తి వాసవి మహిళలు, లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్, జూనియర్ ఛాంబర్ ప్రతినిథులు, అధికారులు, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. సరస్వతి విద్యా సంస్థల అధినేత రమణారెడ్డి, ఏఎమ్‌సి ఛైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్ దంపతులు, శిద్దా పాండురంగారావు, కృష్ణసాయి గ్రానైట్ శిద్దా హనుమంతరావు, ఆపిల్ గ్రానైట్ శిద్దా సూర్య ప్రకాశరావు, రంగమన్నార్, చలువాది హనుమంతరావు, గుప్తాస్ వీరబాబు, జిల్లా మైనింగ్ అధికారులు, హనుమంత్, హంస గ్రానైట్ చంద్ర, గ్రానైట్ వ్యాపారి రవి చంద్రన్, గౌస్ బాషా, చందోలు మణికంఠ, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొగ్గవరపు సుబ్బారావు, కరూర్ వైశ్య బ్యాంక్ సిబ్బంది, ఒంగోలుకు చెందిన వాణిజ్య వర్తక సంఘాలకు చెందిన ప్రముఖులు పెద్ద ఎత్తున తరలి వచ్చి శిద్దా రాఘవరావు కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసారు. శ్రీశైలం దేవస్థానం, వల్లూరు దేవస్థానం అధికారులు వేద ఆశీర్వాదాలు, తీర్థ ప్రసాదాలు అందచేసారు.

## ఉలవపాడు జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 1)

జీవీఎస్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉలవపాడు ఎన్ఎస్-ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జనవరి 2 నుండి 8 వ తేదీ వరకు ఉలవపాడు మండలం మర్రిచెట్టుసంఘం మరియు ఉలవపాడు కళాశాల క్యాంపస్ లో స్పెషల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుంది అని దీనికీ విద్యార్థులందరూ హాజరవ్వాలని ప్రోగ్రాం ఆఫీసర్ గారపాటి గోపీ చంద్ ప్రకాష్, కళాశాల ప్రిన్సిపాల్ కె శ్రీనివాసరావు తెలిపారు. క్యాంపు లో పాల్గొన్న విద్యార్థులకు ఆంధ్రాకేసరి విశ్వావిద్యాలయం, ఒంగోలు వారి సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుంది.

## ఘనంగా ఆకుపాటి క్యాంపు కార్యాలయంలో 2026 నూతన సంవత్సర వేడుకలు



(షణ్ముఖ వెలుగు, పామూరు, జనవరి 1)

నూతన సంవత్సర వేడుకను పురస్కరించుకుని నెల్లూరు రోడ్ నందు గల ఆకుపాటి క్యాంపు కార్యాలయం నందు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. తనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా శుభాకాంక్షలు తెలియజేసిన మిత్రులు, శ్రేయోభిలాషులు, ప్రజాప్రతినిధులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## 37వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు






(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జనవరి 1)

37వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా 1.1.2026 నుండి 31.1.2026 వరకు ఈ కార్యక్రమం జరుగుతుంది. కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను మార్కాపురం జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పి రాజా బాబు ఆవిష్కరించారు. 30 రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా వాహనదారులకు, వాహన చోదకులకు, ప్రజలకి రోడ్డు భద్రతపై అవగాహన, వాళ్ళు పాటించవలసిన బాధ్యతలు గురించి పోలీస్, పంచాయతీ రాజ్, మున్సిపల్, వైద్య, ఆరోగ్య విభాగాలు, , తదితర డిపార్ట్మెంట్లు 30 రోజులు పాటు పాల్గొనడం జరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్, మార్కాపురం జిల్లా రవాణా శాఖ అధికారి చందన ఆదేశాల మేరకు మార్కాపురం పరిధిలో మొదటి రోజు భాగంగా ఈ నెల 1 నుంచి డ్రంకన్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం చట్టరీత్యా నేరం. అలా నడిపిన మోటార్ వాహన చట్టం సెక్షన్ 185 ప్రకారం ఆరు నెలలు జైలు శిక్ష లేదా రూ.10వేల జరిమానా, జరిమానా లేదా రెండు విధించవచ్చు. మోటార్ వాహన చట్టం సెక్షన్ 19 ప్రకారం మూడు నెలలు పాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయబడుతుందని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ మాధవరావు తెలిపారు.

# బాలికను కిడ్నాప్ చేసి హత్యాచారం చేసిన రాగుల శ్రీనును అరెస్టు చేయాలి

### దళిత నేత నేలం డిమాండ్




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 1)

16 సంవత్సరాల మైనర్ బాలికను నమ్మించి కిడ్నాప్ చేసి హత్యాచారం చేసిన రాగుల శ్రీనును అరెస్టు చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. గురువారం ఒంగోలు రిమ్స్ హాస్పిటల్‌లో సఖి కేంద్రం వద్ద బాధితురాలను పరామర్శించి వారి కుటుంబ సభ్యులతో నీలం మాట్లాడారు. గత డిసెంబర్ నెల 26వ తారీకు పనికి వెళ్లిన పదహారేళ్ళ బాలికను పొలం నుండి బైకు ఎక్కించుకొని మాయ మాటలు చెప్పి నాగార్జునసాగర్ కు రాగులు శ్రీను అనే 30 సంవత్సరముల వ్యక్తి తీసుకువెళ్లాడన్నారు. సుమారు ఐదు రోజులు లాడ్జిలో నిర్బంధించి మైనర్ బాలిక పై రాగుల శ్రీను హత్యాచారం చేశాడన్నారు. బాలిక తల్లి టంగుటూరు రమణమ్మ బిసి రజిక కులానికి చెందినదన్నారు. ఆ గ్రామంలో వీరు ఒక్కరిదే రజిక కుటుంబం అన్నారు. బాలిక తల్లి కురిచేడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా మొదట మిస్సింగ్ కేసుగా నమోదు చేశారన్నారు క్రైమ్ నెంబర్ 96/25 గా కేసు నమోదు చేశారు. ముద్దాయి సెలోసే ఆధారంగా కూర్చేడు ఎస్సై శివ ఆధ్వర్యంలో పోలీసులు నాగార్జునసాగర్ వెళ్లి బాలికను ముద్దాయిని తీసుకొచ్చారన్నారు. తరువాత ముద్దాయి తలుపు వారు కూటమి ప్రభుత్వం వారికి చెందినవారు కావడంతో కేసు రాజీకై వేరసారాలు నడిపించారన్నారు. ఈ విషయం తమకు తెలిసి రాత్రి సంబంధిత సర్కిల్ ఇన్స్పెక్టర్ తో నీలం మాట్లాడటం జరిగిందన్నారు. వెంటనే అప్పుడు సదరు బాలికను దర్శి హాస్పిటల్కు వైద్య చికిత్స నిమిత్తం పంపించారన్నారు. అక్కడ లేడీ డాక్టర్ లేకపోవటంతో నేరుగా ఒంగోలు గవర్నమెంట్ హాస్పిటల్ కు సదరు బాలికను పోలీసులు తీసుకొచ్చారన్నారు. ఈరోజు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కూడా బాలికకు వైద్య చికిత్సలు చేయించకుండా కాలయాపన చేశారన్నారు. అంతట మాల మహానాడు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దారా అంజయ్య కాకుమాను రవి హాస్పటల్ కు వెళ్లి ఇన్చార్జి సూపర్నెంట్ నామినేని కిరణ్ తో ఫోన్లో మాట్లాడటం జరిగిందన్నారు నామినేని కిరణ్ ఆదేశాలతో వెంటనే వైద్యురాలు సఖి సెంటర్కు తీసుకువెళ్లి వైద్య పరీక్షలు చేశారన్నారు. ఇంతలో కూర్చేడు ఎస్సై శివ ఏఎస్ఐ మోహన్ రావు తమ పోలీసు బృందంతో ఒంగోలు గవర్నమెంట్ హాస్పిటల్ కు చేరుకున్నారన్నారు. ఈ కేసులో తాలూకా మహిళా ఎస్సై మరియు మహిళా ఏఎస్ఐ గౌతమి ప్రత్యేకంగా బాధితురాలి వద్ద స్టేట్మెంట్ తీసుకున్నారన్నారు. ఈ కేసు వివరాలు చెప్పవలసినదిగా కూర్చేడు ఎస్ఐ శివను మీడియా ప్రతినిధులు కోరగా ఉన్నతాధికారుల అనుమతి లేనిది తాను మాట్లాడనని హడావుడిగా వెళ్లిపోయాడన్నారు. అంతట దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణతో నీలం నాగేంద్రం మాట్లాడటానికి ఫోన్ చేసి ప్రయత్నించగా దర్శి డిఎస్పి ఫోన్ సమాధానము ఇవ్వలేదన్నారు. రజక బాలికను కిడ్నాప్ చేసి నాలుగు రోజులు లాడ్జిలో హత్యాచారం చేసిన కిడ్నాపర్ మరియు రేపిస్ట్ ఇద్దరు పిల్లలు గల కామందుడు రాగుల శ్రీనును అరెస్టు చేయవలసినదిగా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, కార్యదర్శి కాకుమాను రవి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టి నాయకులు జీవరత్నం, దేవరపల్లి గోపి, తదితరులు ఉన్నారు.

## నేడు కందుకూరు 132కేవీ సబ్ స్టేషన్‌లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా
అన్నీ గ్రామాలకు నిరంతర విద్యుత్ సరఫరా
అనివార్య కారణాలవల్ల అంతరాయం ఏర్పడితే
ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 1)

కందుకూరు 132/33 కెవీ సబ్ స్టేషన్ పరిధిలో 2వ తేదీ శుక్రవారం 33కేవీ నర్సింగోలు ఫీడర్ బ్రేకర్ రీప్లేస్మెంట్ పనుల కారణంగా 33కెవీ బస్ కు విద్యుత్ సరఫరా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిలిపి వేయడం జరుగుతుందని ఏఈ మెయింటినెన్స్ శోభారాణి గురువారం తెలిపారు. దీని కారణంగా 132కెవి కందుకూరు సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్నీ 33కెవి ఫీడర్లకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుండగా, వాటికి ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకొని ఉన్నారు. 33కేవీ నర్సింగోలు, సింగరాయకొండ ఫీడర్లకు 132 కెవి టంగుటూరు నుండి, అదేవిధంగా 33కెవి గుడ్లూరు, పొన్నలూరు, పోకూరు, కందుకూరు టౌన్, రూరల్ ఫీడర్లకు 132 కెవి లింగసముద్రం నుండి ప్రత్యామ్నాయంగా కరెంటు ఇవ్వనున్నారు. దీనితో ప్రజలకు ఎటువంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందనుంది. ఏదేని అత్యవసర కారణాలతో ప్రమాదవశాత్తు విద్యుత్ లైన్ లలో బ్రేక్ డౌన్ లు జరిగి సరఫరాకు అంతరాయం ఏర్పడితే ప్రజలు విషయాన్ని గమనించి విద్యుత్ వారికి సహకరించగలరని విజ్ఞప్తి చేశారు. మరమ్మత్తుల అనంతరం 132 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్నీ 33 కేవీ ఫీడర్లకు యధావిధిగా విద్యుత్ సరఫరా పునరుద్ధరించబడునని తెలియజేశారు.

# కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 1)

నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ పి రాజాబాబుకు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. గురువారం క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ వేడుకల్లో కలెక్టర్‌ను కలిసిన వారిలో ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, నగర మేయర్ గంగాడ సుజాత, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయకుమార్, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఎపి మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, కందుకూరు సబ్ కలెక్టర్ హిమ వంశీ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఒంగోలు, అద్దంకి డివిజన్ల ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న, వివిధ శాఖల జిల్లా అధికారులు ఉన్నారు. హాస్టల్లో ఉంటున్న విద్యార్థులకు ఉపయోగపడేలా పుస్తకాలు, పెన్నులు, పరీక్ష ప్యాడ్స్, బ్యాగ్స్, ఫ్యాన్లను కలెక్టర్‌కు అందించారు.















On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# టీడీపీ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**వేలాదిమందితో కిటకిటలాడిన ప్రాంగణం**
**ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలిపేందుకు పోటీపడ్డ వివిధ వర్గాల ప్రజలు**
**పెద్ద ఎత్తున తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు**
**ప్రభుత్వ ఏరియా వైద్యశాల అభివృద్ధికి రూ.2 లక్షలకు పైగా విరాళాలు**

**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 1)**

కందుకూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 2026 నూతన సంవత్సర వేడుకలు గురువారం అట్టహాసంగా జరిగాయి. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసేందుకు వివిధ వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇంకా బిజెపి జనసేన నేతలు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపేందుకు పోటీపడ్డారు. ముందుగా పట్టణ టిడిపి నాయకులు ఏర్పాటుచేసిన 40 కిలోల భారీ కేకును ఎమ్మెల్యే నాగేశ్వరరావు కట్ చేసి, నియోజకవర్గ ప్రజల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణ పార్టీ నేతలు యాపిల్ దండతో, సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో గజమాలతో ఎమ్మెల్యేను సత్కరించారు. కందుకూరు పట్టణం తో పాటు కందుకూరు, వలేటివారిపాలెం, లింగసముద్రం, ఉలవపాడు, గుడ్లూరు మండలాల నుంచి భారీ సంఖ్యలో కార్యకర్తలు తరలిరావడంతో టిడిపి కార్యాలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు చెప్పేందుకు కార్యకర్తలు క్యూ కట్టారు. ఇంకా పలు శాఖల అధికారులు, పలు రాజకీయపార్టీల నేతలు తరలివచ్చి వేడుకల్లో పాలుపంచుకున్నారు. ముఖ్యంగా మహిళలు, యువకులు అధికంగా కనిపించారు. మరోవైపు ఏడాది వేడుకలను వినూత్నంగా జరగాలని ఆశించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, తన వద్దకు వచ్చేవారు శాలువాలు, పూలదండలు, బొకేలు తీసుకురావద్దని ముందుగానే సూచించారు. పేద పిల్లల చదువులకు అవసరమైన వస్తు సామాగ్రి తీసుకురావాలని, కందుకూరు లోని ప్రభుత్వ ఏరియా వైద్యశాల అభివ ృద్ధికి మంచి మనసుతో విరాళాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. దీంతో నాయకులు, కార్యకర్తలు... నోటు పుస్తకాలు, పెన్నులు, ప్యాడ్లు తీసుకొచ్చి ఎమ్మెల్యే గారికి అందించారు. మరి కొంతమంది ఆసుపత్రి అభివ ృద్ధికి స్వఛ్ఛందంగా నగదు రూపంలో విరాళాలు అందించారు. పట్టణ టిడిపి మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు 55,555 రూపాయలు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు 50 వేలు, ఇంకా మరి కొంతమంది కలిపి సుమారు రెండు లక్షలకు పైగా విరాళాలను ఎమ్మెల్యే చేతికి అందించారు. ఎంతో వారందరినీ ఎమ్మెల్యే నాగేశ్వరావు మనస్ఫూర్తిగా అభినందించారు. వేడుకల సందర్భంగా నాయకులు, కార్యకర్తలు తీసుకువచ్చిన వివిధ రకాల పండ్లను, స్థానిక ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో సుమారు వందమందికి పైగా రోగులు, సిబ్బందికి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వలేటివారిపాలెం మండల టిడిపి పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి క ృషా?రెడ్డి, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, ఆంధ్రప్రదేశ్ విద్యా మరియు సంక్షేమ మౌలిక వసతుల అభివ ృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, నెల్లూరు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు ఉన్నం వీరాస్వామి, పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు ఉప్పుటూరి శ్రీనివాసరావు, చదలవాడ కొండయ్య, బెజవాడ ప్రసాద్, నాదెళ్ల వెంకట రమణయ్య, షేక్ రఫీ, షేక్ రూబీ, కల్లూరి శైలజ మరియు క్లస్టర్ యూనిట్ ఇన్చార్జులు అనుబంధ సంఘాల అధ్యక్షులు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు.









# ప్రజా ప్రతినిధులను, అధికారులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు

**తెలియజేసిన పోతినేని శ్రీనివాసరావు, మండల నాయకులు**

**(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, జనవరి 1)**

నూతన సంవత్సరం సందర్భంగా గురువారం మండల సీనియర్ నాయకులు పోతినేని శ్రీనివాసరావు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ కామేపల్లి సీతారామయ్య, కమ్మ సేవా సంఘం అధ్యక్షులు మండవ మురళీకృష్ణ లను కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉప్పుగుండూరు నాగేశ్వరరావు, బొమ్మల చిరంజీవి, గట్టినేని అయ్యన్న, రాజు, తదితరులు పాల్గొన్నారు.













# యర్రగొండపాలెం టిడిపి పార్టీ కార్యాలయంలో మిన్నంటిన నూతన సంవత్సర వేడుకలు

**ఎరిక్షన్ బాబుకి శుభాకాంక్షలు తెలిపిన కూటమి కేడర్**



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జనవరి 1)**

యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకలలో పాల్గొన్న టీడీపీ కూటమి శ్రేణులకు, అధికారులకు, శ్రేయోభిలాషులు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కొత్త సంవత్సరంలో భగవంతుడు అందరిని సుఖ సంతోషాలను ప్రసాదించాలని ఎరిక్షన్ బాబు తెలిపారు.

# బాపట్ల ఎంపీ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 1)**

లోక్ సభ ప్యానల్ స్పీకర్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం బాపట్ల పట్టణంలోని ఎంపీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. 2026వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ కొత్త ఏడాది బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, అభివ ృద్ధిని నింపాలని ఆకాంక్షించారు. బాపట్ల అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి తాము



ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. కార్యకర్తలు, నాయకుల మధ్య ఎంపీ కేక్ కట్ చేసి సంబరాలను ప్రారంభించారు. వేడుకలకు విచ్చేసిన వివిధ శాఖల అధికారులకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజా సేవలో మరింత చురుగ్గా పాల్గొనాలని కోరారు. భారీ సంఖ్యలో తరలివచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు సామాన్య ప్రజలను ఆయన ఆత్మీయంగా పలకరించారు. పూలమాలలు, శాలువాలతో ఎంపీని కార్యకర్తలు సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# అట్టహాసంగా ఎమ్మెల్యే కందుల ఇంట నూతన సంవత్సర సంబరాలు

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జనవరి 1)**

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఇంటి వద్ద నూతన మార్కాపురం జిల్లాలో నూతన సంవత్సర వేడుకలు అంగరంగ వైభవంగా సాగాయి. ఎమ్మెల్యేకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు నియోజకవర్గంలోని ప్రజలు పోటీపడ్డారు. అర్ధరాత్రి నుండే ప్రజలు క్యూ లైన్‌లో ఎమ్మెల్యే ఇంటి వద్దకు వచ్చి ఎమ్మెల్యేకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో నూతన మార్కాపురం జిల్లాలో ఈ సంవత్సరం అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. అందరం కష్టపడి మార్కాపురం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుదామని ప్రజలకు పిలుపునిచ్చారు.








































